నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
ఆదివారం 24, నవంబర్ 2024 పేజీలు - 8

## ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలను విజయవంతం చేయాలి

### – మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి డిసెంబర్ 7 నాటికి సంవత్సరం పూర్తి చేసుకుని విజయవంతంగా రెండవ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజాపాలన ప్రజావిజయోత్సవాలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంతోఈ నెల 24 వ తేదీన ఆదివారం సాయంత్రం 5 గంటలకు పట్టణ పరిధిలోని కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి శనివారం ప్రకటనలో కోరారు. ప్రజాపాలన విజయోత్సవాల మిగతా 3లో







## మీడియా సమాజానికి అద్దం లాంటిది

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

మీడియా సమాజానికి అద్దం లాంటిదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరి చౌరస్తాలో జిల్లా ప్రెస్‌క్లబ్‌ను ప్రారంభించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో మంచితో పాటు,కొన్ని లోపాలు ఉంటాయని, వాటిని తమ దృష్టికి తీసుకువస్తే జిల్లా యంత్రాంగం తరఫున తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మీడియా సమాజానికి పారదర్శకంగా, స్ఫూర్తితో పనిచేసి సమాజానికి మంచి చేసేందుకు కృషి చేయాలన్నారు. మీడియా ప్రతినిధులకు సంబంధించిన సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని, జర్నలిస్టుల ఇంటి స్థలాల విషయం తనతో పాటు, రాష్ట్రా రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి దృష్టిలో ఉందని, ఆ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. నల్గొండ జిల్లాకు శాశ్వత ప్రెస్ క్లబ్ భవనం వస్తుందని అన్నారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మిగతా 7లో

## సెయింట్ ఆల్ఫాన్స్ హైస్కూల్ డైమండ్ జూబ్లీ సెలెబ్రేషన్స్






నల్గొండ అర్బన్, మేజర్‌న్యూస్ : నల్గొండ పట్టణంలోని సెయింట్ ఆల్ఫాన్స్ హైస్కూల్ డైమండ్ జూబ్లీ సెలెబ్రేషన్స్‌లో ముఖ్య అతిథిగా గుత్తా అమిత్ రెడ్డి, చైర్మన్, తెలంగాణ డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్, తెలంగాణ రాష్ట్రం పాల్గొని, ఈ స్కూ ల్ పూర్వ విద్యార్థులు అన్ని రంగాల ఉన్నత స్థాయిలో ఉన్నారు. ఈ స్కూల్‌కి నల్లగొండ జిల్లాలోనే గొప్ప పేరు, ప్రఖ్యాతి కలదు. ఈ స్కూల్‌లో చదవడం విద్యార్థులు గొప్ప వరంగా భావించాలి. ప్రస్తుత విద్యార్థులు కూడా బాగా కష్టపడి చదివి ఉన్నత రంగాలలో స్థిరపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, పూర్వ విద్యార్థి తిప్పర్తి మాజీ జడ్పీటీసీ పాశం రాం రెడ్డి, ఉపాధ్యాయులు, పూర్వపు విద్యార్థులు, పాల్గొనడం జరిగింది.

## ఆహారం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

### – ఆదనపు కలెక్టర్



భువనగిరికలెక్టరేట్, మేజర్‌న్యూస్ : విద్యార్దులకు అందించే ఆహారంలో తగిర జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా రెవిన్యూ ఆద నపు కలెక్టర్ వీరారెడ్డి సంబందిత అధికారు లను ఆదేశించారు. ఈ సందర్భంగా మోటకొండూర్ మండలంలోని బాలికల బి.సి రెసిడెన్షియల్ పాఠశాలలను ఆకస్మీకంగా తనిఖీ చేసారు.హస్టల్‌లో ఉన్న స్టోరూంను ముందుగా పరిశీలించి అక్కడ నిల్వ ఉన్న పప్పు,బియ్యం,గుడ్లు తదితర వాటిని తనిఖీ చేసారు. ఎక్కువ కాలం నిల్వ ఉంచిన ,పురుగు పట్టిన, తేది అయిపోయిన సరుకులను ఉపయోగించరాదని, నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. విద్యర్ధులకు రుచికరమైన భోజనం అందించాలని అన్నారు. తాజా కూరగాయలను వాడవలెనని తెల్పారు. వంట పాత్రను శుబ్రంగా ఉంచుకోవాలని తెల్పారు. విద్యార్దులకు వడ్డించే ప్రదేశాల కూడ శూబ్రంగా ఉంచుకోవాలని సూచిం చారు.విద్యార్దులతో మాటలాడుతు జీవితంలో ఎలాంటి సమస్యలైన ఎదుర్కోనుటకు సిద్దంగా ఉండాలని అన్నారు. ధైర్యంగా ఉండాలని తెల్పారు.ఈ కార్యక్రమములో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి,ఎంఆర్ఓ విజయలక్ష్మీ,ప్రిన్సిపాల్ జ్యోతి,అసిస్టెంట్ ప్రిన్సిపాల్ స్వామి సంబందిత అధికారులు పాల్గోన్నారు.

## ఈశా గ్రామోత్సవం ద్వారా నల్గొండ జిల్లాలోని మహిళలు, వాలంటీర్లలో స్ఫూర్తిని పెంపొందింప చేయాలి





**నల్గొండ జిల్లా బ్యూరో**

ఈశా గ్రామోత్సవం ద్వారా నల్గొండ జిల్లాలోని మహిళలు, వాలంటీర్లలో స్ఫూర్తిని పెంపొందింప చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. శనివారం ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించిన ఈశా గ్రామోత్సవం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నల్గొండ జిల్లాలో ఈశా గ్రామోత్సవం నిర్వహించడం సంతోషమని, అందుకు కలెక్టర్ ఈశా ఫౌండేషన్‌ను అభినందించారు. జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న ఈశా గ్రామోత్సవ్‌లో గెలుపొందిన వారు రాష్ట్ర స్థాయికి, తదనంతరం జాతీయ స్థాయికి వెళ్తే అక్కడ 5 లక్షల రూపాయల ప్రైజ్ మనీ పొందవచ్చు అని తెలిపారు. జిల్లా నుంచి పాల్గొంటున్న క్రీడాకారులు నల్గొండ జిల్లాకు బహుమతి తీసుకువచ్చే విధంగా చూడాలని కోరారు. మనస్ఫూర్తితో, చిత్తశుద్ధితో పనిచేస్తే తప్పనిసరిగా ఏదైనా సాధ్యమవుతుందన్నారు. కోయంబత్తూర్‌లో ఉన్న ఈశా అతిపెద్ద కేంద్రాన్ని సందర్శించే విధంగా జిల్లా మహిళలు, వాలంటీర్లను ఉచితంగా తీసుకువెళ్లేలా ఈశా ఫౌండేషన్ చర్యలు తీసుకోవాలని, దాని ద్వారా నల్గొండ జిల్లాలో మహిళలు క్రీడాకారులకు మంచి స్ఫూర్తి వస్తుంది అని అన్నారు. నల్గొండ జిల్లాను దక్షిణ భారతదేశంలో ఒక మంచి గుర్తింపు వచ్చేలా చూడాలని ఆమె కోరారు. జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల అధికారి సి.హెచ్. విష్ణుమూర్తి, జిల్లా పౌర సంబంధాల ఆధికారి యు.వెంకటేశ్వర్లు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ప్రసాద్, ఏచూరి శైలజ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన వాలీబాల్, జడ కోలాటం కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పాల్గొని మహిళలకు స్ఫూర్తిని ఇచ్చారు.

# సూర్య కథనానికి అపూర్వ స్పందన

- "అధిక లోడ్‌తో అతలాకుతలం

ఇబ్బందులకు గురి అవుతున్న వినియోగదారులు" కథనంపై స్పందించిన విద్యుత్తు అధికారులు

- ఫెయిల్యూర్ అయిన సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఫిట్టింగ్

- విద్యుత్తు అధికారులకు సూర్య దినపత్రికకు ప్రతినిధికి

ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కాలనీ వసూలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని సింగారం గ్రామంలో గ్రామ పంచాయతీ పక్కన సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ ఇటీవల కాలిపోయిందని కాలనీ వాసులు వాపోయారు. అప్పటి నుంచి తాత్కాలికంగా వినియోగదారులకు ఇబ్బంది కలుగకుండా వేరొక చోట నుంచి లైన్ కలిపారు. కానీ ఇట్టి లైన్‌తో సరియైన విద్యుత్తు రాక అధిక లోడ్‌తో వస్తుండటం వలన వినియోగదారులు ఇబ్బందులకు గురి అవుతూ కనీసం ఫ్యాన్‌లు తిరగడం లేదని అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి విషయం పై సూర్య దినపత్రికలో శనివారం "అధిక లోడ్‌తో అతలాకుతలం ఇబ్బందులకు గురి అవుతున్న వినియోగదారులు" అనే కథనం ప్రచురితం అయింది. వెంటనే విద్యుత్తు అధికారులు స్పందించి ఫెయిల్యూర్ అయిన సింగిల్ ట్రాన్స్ఫర్మర్ తీసుకువెళ్లి దాని స్థానంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఫిట్టింగ్ వేశారు. దీంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యుత్తు అధికారులకు, సూర్య దినపత్రికకు, మునుగోడు సూర్య ప్రతినిధికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని ఘనంగా సన్మానించిన బిజెపి నాయకులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండలంలో గొల్ల కురుమల సదర్ సమ్మేళనానికి శుక్రవారం రాత్రి మునుగోడుకు వచ్చిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లునీ మునుగోడు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య ఆధ్వర్యంలో నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన రాబోయే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కష్ట పడి పని చేసి పార్టీనీ బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్, కస్తూరి ఫౌండేషన్ సభ్యులు పెన్నింటి నరేందర్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి సతీష్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఏర్పుల క్రాంతి కుమార్, దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య, బిసి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి నేలకంటి రమేష్, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కొండ మల్లేష్, పోలే వెంకటేశ్వర్లు, మునుగాల శ్రీనివాస్, చారి, దాం విష్ణు, దేశిడి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

### రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# ఆర్థిక సహాయం అందజేత





చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల మండలం స్వాములవారి లింగోటం,రెడ్డి బావి గ్రామాలలో రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు వర్కాల లక్ష్మయ్య కుటుంబానికి 15 వేల రూ.రెడ్డిబావి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నందగిరి బాలరాజు కుటుంబానికి 15 వేల రూ.ఆర్థిక సహాయం ట్రస్ట్ కార్యదర్శి ఎండి.ఖయ్యూమ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిరుపేద కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు చేవెళ్లి శివకృష్ణ, గంగాపురం వెంకటేశం, దేవాలయ కమిటీ చైర్మన్ కూర్నాల వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి విక్రమ్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గంగాపురం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# సంబరాలలో బిజెపి శ్రేణులు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : మహారాష్ట్రలో మరోసారి బిజెపి గెలిచినందుకు చౌటుప్పల మండలం, మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రచారం చేసినప్పటికీ గెలవకపోవడంతో హాస్యాస్పద ఉందని తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, మున్సిపల్ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్,గుజ్జుల సురేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్, ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి దాసోజు బిక్షమాచారి, కాసుల వెంకటేశం, ముత్యాల భూపాల్ రెడ్డి, మునగాల తిరుపతిరెడ్డి ఉబ్బు బుచ్చయ్య, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కట్ట కృష్ణ, బుడ్డ సురేష్, వనం ధనుంజయ, కడారి ఐలయ్య, ఫకీరు శ్రీనివాసరెడ్డి, లగ్గొని పాండు, పబ్బు వంశీ, కాయితి ముత్యాలు, పర్న శేఖర్ రెడ్డి, కానుగు కొండల్, కానుగు శేఖర్, బొలెముని శ్రీశైలం, భాస్కర్, దామోదర్ రెడ్డి, కృష్ణ, బాతరాజు లింగస్వామి పాల్గొన్నారు.

# డ్రైనేజీ పనులలో నాణ్యత లోపించింది

- గోశిక కరుణాకర్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల పట్టణం లోని రోడ్డుకిరువైపులా నిర్మిస్తున్న డ్రైనేజీ నాణ్యత పనుల గురించి సిపిఎం చౌటుప్పల్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గోశిక కరుణాకర్ స్థానిక ఆర్డిఓ శేఖర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసా గుతున్నాయని అన్నారు. అందులో భాగంగా రోడ్డుకి ఇరువైపులా వచ్చే సర్వీస్ రోడ్డులో డ్రైనేజ్ నిర్మాణాలు చేపడుతున్నారని అన్నారు.ఇట్టి డ్రైనేజీ నిర్మాణాలు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నాసిరకం పనులు చేస్తున్నారని, అదేవిధంగా చౌటుప్పల్ చెరువు నిండి అలుగు నుండి నీరు వెళ్లే పరిస్థితి లేకుండా పోతుందని, ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణంలో నిర్మిస్తున్న కాలువలో వర్షాలు కురిసినప్పుడు వచ్చే వరదలకు సరిపోవని,వాటి విస్తరణ పెంచాల్సిన అవసరం ఉందని భవిష్యత్తులో చౌటుప్పల్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని నాణ్యత ప్రమాణాలతో కూడిన నిర్మాణాలు చేసే విధంగా, చౌటుప్పల్ చెరువు నిండి అలుగు వెళ్లే వరద కాలువ నిర్మాణం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా,బూరుగు కృష్ణారెడ్డి, బండారు నరసింహ, మండల నాయకులు ఆకుల ధర్మయ్య, భావనలపల్లి స్వామి, బత్తుల దాసు, తిగుళ్ల శ్రీనివాస్, బోదాసు నరేష్ పాల్గొనడం జరిగింది.

# అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కావాలి

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప దీక్షపరులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.అన్న ప్రసాద పోషకులు గుర్రం వెంకటేష్ -విమల దంపతులచే ప్రారంభించారు. ఈ సందర్భంగా అన్నప్రసాద పోషకులు మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదం నిర్వహించడం చాలా ఆనందంగా తృప్తిగా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో కామిశెట్టి భాస్కర్ గురుస్వామి, బొబ్బిళ్ళ మురళి గురుస్వామి, తూర్పాటి శంకర్, ఉప్పు ఆంజనేయులు, మోగుదాల రమేష్ గౌడ్ బొడిగె బాలకృష్ణ గౌడ్, కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, తాడూరి పరమేష్, గోశిక నరసింహ, తూర్పాటి నరసింహ, గోశిక బాలరాజు తదితర అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.



# వికలాంగుల పెన్షన్ పెంచాలి

## వర్షిత్ రెడ్డి, రామరాజు యాదవ్

## వికలాంగులకు న్యాయమైనపరమైన డిమాండ్ పెన్షన్ పెంచాలి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : వికలాంగుల న్యాయపరమైన డిమాండ్ లను ప్రభుత్వం పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు డా.నాగం వర్షిత్ రెడ్డి, నల్గొండ పార్లమెంటరీ కో కన్వీనర్ పిల్లి రామరాజు యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం నల్గొండ కలెక్టర్ రేట్ వద్ద రిలే నిరాహార దీక్షలు. వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి పెరిక శ్రీనివాసులు ఆధ్వ ర్యంలో 6 రోజు ముగింపు దీక్షకు ముడుగోడు నియోజకవర్గంలోని దివ్యాంగులు పాల్గొన్నారు. ఈ దీక్షను సంఘీభావం తెలుపుతూ అలాగే దీక్ష విరమణ చేసిన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి,నల్గొండ పార్లమెంటరీ కో కన్వీనర్ పిల్లి రామరాజు యాదవ్ విరమింపజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వృద్ధులు, వితంతువులు, ఒంటరి, బీడీ కార్మికులకు, చేనేత కార్మికులతో పాటు వికలాంగులకు కూడా. 4000 రూపాయలు, 6000 రూపాయలు పెన్షన్ అధికారంలోకి రాగానే ఇస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. అధికారంలోకొచ్చి 11 నెలలు గడుస్తున్న ఇంతవరకు పెంచుతామన్న చేయూత ఆసర పెన్షన్ల మీద మాట్లాడకపోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. గత వారం రోజులుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ రేట్ల వద్ద రిలే నిరాహార దీక్షలు చేస్తున్న వికలాంగుల సమస్యను ప్రభుత్వం పట్టించుకోవడం, రాష్ట్ర ప్రభుత్వానికి వృద్ధుల పైన వితంతువుల పైన వికలాంగుల పైన ఎంత ప్రేమ ఉన్నదో అర్థమవుతుందన్నారు. నవంబర్ 26 తారీకు రోజున ఇంద్ర పార్క్‌లో జరిగే పెన్షన్ దారుల ఆవేదన ధర్నా కార్యక్రమానికి ముందే కాంగ్రెస్ ప్రభుత్వ స్పందించి వాళ్ళ న్యాయపరమైన డిమాండ్‌లపైన స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో



వికలాంగులు ఎలాంటి ఉద్యమాలు చేసిన భారతీయ జనతా పార్టీ తరపున పూర్తి మద్దతు ఉంటుందని, ప్రత్యక్ష ఉద్యమంలో కూడా పాల్గొంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాదిగ, బీసీ నాయకులు రమణ మూదిరాజ్, జిల్లా కన్వీనర్ కొమ్ము హరికుమార్, జిల్లా కో- కన్వీనర్ వీరబోయిన సైదులు యాదవ్, సీనియర్ నాయకులు చిలుముల జలంధర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు చైతన్య రెడ్డి, రాష్ట్ర మహిళా నాయకురాలు రెడ్డి మాస్ ఇంద్రిరా చౌదరి, పాల్వాయి సుధాకర్, పెరమ్మల రవి, జిల్లా భాస్కర్, నరసింహ గౌడ్, దశరథ, లక్ష్మయ్య, సత్యనారాయణ, మంగమ్మ, భాగ్యమ్మ, సైదమ్మ, భారత వికలాంగుల పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడు మచ్చ గిరి, ముత్తయ్య, అంజి, సందీప్, రవి కుమార్, శ్రీకాంత్, లక్ష్మి రామేశ్వరి, బొమ్మగంటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టకు తక్షణమే నిధులు విడుదల చేయాలి

## డిసిసిబి మాజీ చైర్మన్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గొంగిడి మహేందర్ రెడ్డి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట దేవస్థానానికి తక్షణమే ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని బీసీసీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. వీరు మీడియాతో మాట్లాడుతూ వేములవాడ లాంటి దేవస్థానానికి అక్కడి నాయకులు పెద్ద ఎత్తున నిధులు కేటాయించేలా కృషి కృషి చేస్తున్నారని కానీ యారు గుట్టకు ఎందుకు నిధులు విడుదల కావడం లేదని అన్నారు స్థానిక ఎమ్మెల్యే జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెంటనే యారోటకు నిధులు విడుదల చేసేలా కృషి చేయాలని అన్నారు. ఎందుకు విడుదల కావడం లేదు వారు సమాధానం చెప్పాలన్నారు. అవసరమైతే కోమటిరెడ్డి పర్యటన కూడా అడ్డుకుంటామని అన్నారు. మిషన్ భగీరథ మిషన్ కాకతీయ కేసీఆర్ కృషి వల్ల జరిగినటువంటి పథకాలు అని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. కెసిఆర్ కృషితో చేసిన పథకాలను తమ అభివృద్ధి పనులుగా కాంగ్రెస్ నా యకులు చెప్పుకుంటున్నారని విమ ర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్లే ఈరోజున అన్ని ప్రాంతాలకు సాగు తాగు జిల్లాలు వచ్చే అవకాశం కలుగుతుందని అన్నారు. యాద గిరిగుట్టలో జరిగిన సమావేశంలో మంత్రులు స్థానిక ఎమ్మెల్యే ఎంపీ కేసీఆర్ విమర్శించడం సరికాదని అన్నారు. వీరు తక్షణమే ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీ లను అమలు చేయకుండా ప్రజల ను మభ్యపుచ్చుతున్నారని అన్నారు. ఆరోగ్యారంటీలో ఏవి కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని అన్నారు. నిధులు ఇంతవరకు ఇవ్వలేదని అన్నారు. యాదగిరిగుట్టలో మిగిలిపోయిన అభివృద్ధి పనులకు తక్షణ మే నిధులు విడుదల చేయాలని అన్నారు. వారు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుకోవాలని అన్నారు. మిగిలిన రైతులకు కూడా రైతు రుణమాఫీ చేయాలని అన్నారు. రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయలేదన్నారు. కల్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇవ్వడం లేదని, మహిళలకు 2500 రూపాయలు ఇవ్వడంలేదని విమర్శించారు. ఆరోగ్యానికి అమలు చేయ కుండా తాము అన్ని చేశామని అనడం సరికాదన్నారు. అదేవిధంగా కేసీఆర్ హయాంలోనే నిరుద్యోగులకు వచ్చిన ఉద్యోగాలను తాము ఇచ్చి నట్టుగా చెప్పుకోవడం కాంగ్రెస్ నాయకులకు సరైనది కాదని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఆయన తెలిపారు. ఇలాంటి అభివృద్ధి సంక్షేమ పథకాలు చేయకుండానే ప్రజాపాలనకు విజయోత్సవ సవరణ నిర్వహించడం సరైన కాదని దీన్ని ప్రజలు అర్థం చేసుకుంటారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కర్రె వెంకటయ్య, రవీందర్ గౌడ్, బీరయ్య, నరహరి, శ్రీధర్, మహేందర్, నాగరాజు, క్రాంతి పాల్గొన్నారు.

# గుట్ట పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేసిన ఏసిపి రమేష్ కుమార్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి ఏసిపి పి.రమేష్ కుమార్ శనివారం యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ నిర్వహించినారు. ఇట్టి తనిఖీలు పోలీస్ స్టేషన్‌లో గల ట్రైన్ వెహికిల్‌ని పరిశీలించారు. పోలీస్ వెహికల్స్ కూడా తనిఖీ చేశారు. తదుపరి పోలీస్ కానిస్టేబుల్‌తో డ్రిల్ నిర్వహించడం జరిగింది. అలాగే పోలీస్ యొక్క కిట్లు తనిఖీ చేయడం, రికార్డులు పరిశీలించడం ఆయా కేస్ ఫైల్స్ తనిఖీ చేసి శిక్షలు పడేలా సూచనలు చేశారు. అంతేకాకుండా పోలీస్ సిబ్బందితో మాట్లాడుతూ వారి యొక్క సమస్యలు తెలుసుకున్నారు. మంచిగా పనిచేసే కానిస్టేబుల్స్‌కు రివార్డు ఇచ్చినారు. ఇట్టి రివర్స్ తీసుకున్న వారిలో అనిల్ కుమార్ ఎస్సై, శ్రీనివాస్ హెడ్ కానిస్టేబుల్, విజయ్ కుమార్ రవీందర్ కానిస్టేబుల్స్, స్వాతి ఉమెన్ కానిస్టేబుల్‌లు ఉన్నారు.

# మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ

## జిల్లా తేజస్ నందలాల్ పవార్



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : పట్టణంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజ నందలాల్ పవార్ శనివారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రిన్సిపాల్‌కు పలు సూచనలు చేశారు. హాస్టల్ నందు భోజన పర్యవేక్షణక కొరకై విద్యార్థినులచే మెస్ కమిటీ ఏర్పాటు చేయాలని, ఈ కమిటీ వసతి గృహమునకు తీసుకువచ్చే నిత్యవసర సరుకులు, కూరగాయలు, పండ్లు, కమిటీ పరిశీలించి రిజిస్టర్లలో నమోదు చేసిన తర్వాతే అల్పాహారం, భోజనాలు తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు, వసతి గృహ ఇన్చార్జిలు తప్పక వసతి గృహాలను పరిశీలించి నివేదిక అందజేయాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం విద్యార్థులతో భోజనం చేస్తు విద్యార్థులతో మాట్లాడారు. హాస్టల్ నిర్వహణ విధానాన్ని బోధన విధానాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ పిల్లలు ఆరోగ్యంగా ఉండి మంచిగా చదువుకోవాలని ప్రభుత్వం మీ చదువుల కొరకు అన్ని ఏర్పాట్లు చేసిందని,పరీక్షలలో 100% ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. ఇప్పటినుండి అన్ని ఆకస్మిక తనిఖీలు ఉంటాయని, అన్ని వసతి గృహాలు, రెసిడెన్సీయల్ స్కూల్స్, కెజిబివిలు, పరిశుభ్రతగా ఉండాలని, మేను ప్రకారం అహరం అందించాలని, గుణాత్మక విద్యాబోధన చెప్పాలన్నారు.

# సర్వే డేటా ఎంట్రీ ప్రారంభం

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : గ్రామాల్లో సమగ్ర కుటుంబ సర్వేలో సేకరించిన వివరాలను ఆన్‌లైనలో నమోదు చేసే ప్రక్రియను ప్రారంభించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయాల్లో ఏర్పాటు చేశారు. రెండు సెంటర్లలో 53 మంది కంప్యూటర్ ఆపరేటర్ల ద్వారా షిఫ్ట్ వైజ్‌గా డేటా ఎంట్రీ చేస్తున్నారు. మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు 14,211 ఇళ్ల సర్వే చేపట్టగా వాటిని ఆన్ లైన్ చేసే పని నిర్వహిస్తున్నారు. ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి మండల తహసిల్దార్ యాదగిరి డేటా ఎంట్రీ పనులను పర్యవేక్షిస్తున్నారు.

సూర్య



# ఘనంగా ఆర్ఎస్ ప్రవీణ్ జన్మదిన వేడుకలు





చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో బి ఆర్ ఎస్ నాయకులు అందోజు శంకరాచారి ఆధ్వర్యంలో రక్తదాన శభిరం నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని కల్లుగీత కార్పోరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి,రాష్ట్ర సర్పంచుల పోరం అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ తాడూరి శిరీష-పరమేష్, సర్పంచ్ కొండ శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్వి ఇన్చార్జ్ నలప రాజు రమేష్, తెలంగాణ ఉద్యమ నాయకులు శ్రీరాముల నరసింహ, నీళ్ల లింగస్వామి, రఘు గౌడ్, చంద్రశేఖర్ స్థానిక యువకులు రక్తదానం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి తినిపించుకున్నారు. ఈ సందర్భంగా పల్లె రవికుమార్ మాట్లాడుతూ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గొప్ప దర్శనిక నాయకులని, కెసిఆర్ పాలనలో పేద బిడ్డలకు గొప్ప విద్యను ఉద్యోగ అవకాశాలను కల్పించడంలో గొప్ప పాత్ర పోషించారని కొనియాడారు. అనంతరం చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నత పాత్రను పోషించబోతున్నారని జోస్యం చెప్పారు. నిర్వవాహకులు ఆందోజు శంకరాచారి మాట్లాడుతూ ఆర్ఎస్పి మునుగోడు ఉపఎన్నిక ద్వారా ప్రత్యేక అనుబంధం ఉన్నదని, ఇప్పుడు రాష్ట్రస్థాయిలో కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం అసభ్య పాలనపై క్రియాశీలక ఉద్యమాలు అన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులను, ఎంపిటిసిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు నర్ర నిర్మల, పోకల ఎలిజ బెత్, వేముడాల రాణి, అంజన్ కుమార్, కృష్ణ, చిలక రాజు శివ, నాగేంద్రబాబు, కదారి సైదులు పాల్గొన్నారు.

# ఆడపిల్ల పెళ్లికి పీవి శ్యామ్ సుందర్‌రావు చేయూత



బీబీనగర్, మేజర్‌న్యూస్ : బీబీనగర్ పట్టణకేంద్రానికి చెందిన మిట్టకంటి రాణిబుచ్చిరెడ్డి దంపతుల ఏకైక పుత్రిక సుప్రియ రెడ్డి వివాహానికి పీఆర్ ఫౌండేషన్ అధినేత పీవి శ్యామ్ సుందర్‌రావు శనివారం 30 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి పేదింటి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా నాయకులు పొట్ట నవీన్‌కుమార్, వేంపటి సుదర్శన్, దేవరుప్పల శ్రీధర్, పొట్ట మహేష్,పొట్ట భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### ఎంఎస్ఎన్ పరిశ్రమ ఆధ్వర్యంలో

# ఉచిత వైద్య శిబిరం



బీబీనగర్, మేజర్‌న్యూస్ : బీబీనగర్ పట్టణకేంద్రంలోని ఎంఎస్ఎన్ పరిశ్రమ సహకారంతో మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్,మ్యాక్సివిజన్ హాస్పిటల్,సిటి న్యూరో హాస్పిటల్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని సంజీవయ్య కాలనీలో శనివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఐ ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి,ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్‌లు హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో గ్రామ ప్రజలకు వివిధ రకాల పరీక్షలు జనరల్ మెడిసిన్,హార్ట్ చెకప్,బిపి,షుగర్,కంటి పరీక్షలు సుమారుగా 200 మందికిపైగా పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్ల జోళ్ళతో పాటు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. పేద ప్రజల కోసం దాతల సహకారంతో గ్రామాలలో ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎన్ పరిశ్రమ ప్రతినిధులు మూర్తి,వెంకట్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,ఎస్సై రమేష్,మండలకోఆప్షన్ మాజీ సభ్యుడు ఎండి అక్బర్,బీజేవైఎం జిల్లా నాయకులు పొట్ట నవీన్‌కుమార్,మాదిగ సంఘం అధ్యక్షులు పొట్ట నర్సింహ,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పలాంచి శ్రీకాంత్,పొట్ట శరత్,గ్రామ ప్రజలు,వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### - మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేకర్‌రెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ : విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారంను అందించాలని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్బంగా శనివారం పట్టణంలోని అయ్యప్ప గుడిలో జరుగుతున్న పడి పూజలో పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం హనుమానబాడలో గల గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు వండుతున్న వంట గదిని స్దానిక నాయకులతో కలసి కలయతిరిగి,విద్యార్థులు భోజనం చేస్తున్న వారి దగ్గరకు పోయి, వారికి అందుతున్న భోజనంను పరిశీలించినారు. విద్యార్థులను భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా విద్యార్థులు తమకు సరైన భోజనం పెట్టడంలేదు అని తెల్పారు. అందుకు మాజీ ఎమ్మెల్యే వెంటనే సంబందిత ప్రిన్సిపాల్‌ను పిలిచి, విద్యార్థులకు మంచి నాణ్యమైన భోజనం పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమములో భువనగిరి పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు ఆబోతుల కిరణ్ కుమార్, పట్టణ కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, కొల్పుల అమరేందర్, పాండు, బిక్షపతి, అంజనేయులు తదితరులు పాల్గోన్నారు.

# నిరుపేద ముస్లీం కటుంబానికి డా॥ర్యాకల శ్రీనివాస్ "ఆర్థిక చేయూత"



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి మండల పరిదిలోని తాజ్‌పూర్ గ్రామములో గత కొంత కాలంగా ముస్లీం కుటుంబానికి చెందన షేక్ హనీఫ్ ఆనారోగ్య సమస్యతో భాదపడుతు మరణించడంతో విషయంను గమనించిన,గ్రామానికి చెందిన సామాజిక వేత్త,బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు డా॥ర్యాకల శ్రీనివాస్ తన వంతు సహాయంగా రూ॥5వేల ను అందించారు. ఈ సందర్బంగా గ్రామానికి చెందిన పలువురు మైనార్టీ నాయకులు,గ్రామస్థులు పాల్గోన్నారు.

# వినాయక చౌరస్దాలో మిఠాయిలు పంచిన బిజెపి




భువనగిరి మేజర్‌న్యూస్:దేశంలో వెలుబడిన ఎన్నికల ఫలితాలలో బిజెపి పార్టీ సాధించిన ఘన విజయంనకు బిజెపి పట్టణ ప్రదాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారి ఆద్వర్యంలో స్దానిక వినాయక చౌరస్తాలో బాణా సంచా కాల్చి,మిఠాయిలు పంచిపెట్టినారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా మున్సిపాల్ వైస్ చైర్మన్ మాయదశరథ మరియు జిల్లా ప్రదాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా పాల్గోన్ని మాటలాడుతు మహరాష్ట్ర లో జరిగిన ఎన్నికలలో బిజెపి ఘన విజయంను సాధించడం మోడి నాయకత్వంను భారత ప్రజలు ఆశీర్వదించుచున్నారని తెల్పారు. అవనీతి పరులను అంతమోందించి,బిజెపికి పట్టం కట్టిన మహరాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెల్పారు. ఈ సందర్బంగా కార్యక్రమములో చందుపట్ల వేంకటేశ్వరరావు,జిల్లా ఉపాధ్యక్షులు శ్యాంసుందర్‌రెడ్డి,అధికార ప్రతినిధులు నీలం రమేష్, ఆకుతోట రాము,నాయకులు జనగాం నర్సింహ చారి,రమేష్, మల్లికార్జున్, నర్సింగ్ రావు, అంజనేయులు తదితరులు పాల్గోన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

సంస్థాన్ నారాయణపురం, మేజర్‌న్యూస్ : ఇటీవల వివిధ ఆసుప్రతులనుందు వైద్యం చేయించుకుని ఆర్థిక సహాయం కోరకు ముఖ్యమంత్రి సహాయనిధి ధరఖాస్తులు చేసుకున్నా లబ్దిదారులకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిఫారసుతో మంజురు అయిన రూ. 3,20,000లను మండల కేంద్రంలో శనివారం కాంగ్రేస్ మండల పార్టీ అధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు కరంటోతు శ్రీను నాయక్, డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి కరంటోతు భిక్షపతి నాయక్, కార్యదర్శిలు ఏపూరి సతీష్, ముదంగుల నర్సింహ్మ, మాజీ జెడ్పిటీసి వీరమల్ల భానుమతి వెంకటేశం గౌడ్, చిమిర్యాల మాజీ సర్పంచ్ దోనూరి జైపాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రరెడ్డి, సీనియర్ నాయకలు కత్తుల లక్ష్మయ్య, అంతటి ధనరాజ్, రతుపల్లి యాదయ్య, ఏర్పుల సుధర్శన్, ఉప్పల కృష్ణ, ఉప్పల నాగరాజు, సుర్కంటి జనార్థన్ రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా భగవాన్ శ్రీ శ్రీ సత్య సాయి బాబా వారి
## 99వ జన్మదిన మహోత్సవ వేడుకలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : భగవాన్ శ్రీ శ్రీశ్రీ సత్య సాయి బాబా వారి 99వ జన్మదిన మహోత్సవ వేడుకలు మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లో కన్నుల పండుగగా జరిగినాయి. ఉదయము పతాక ఆవిష్కరణ, నగర సంకీర్తన, హారతి, శ్రీ సత్య సాయి వారి వ్రతములు, భజన, నారాయణ సేవ, మధ్యాహ్నం రాచమల్ల రమేష్ వరలక్ష్మి చే అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి సేవ సమితి కన్వీనర్. మంచన హరిబాబు శర్మ, శ్రీ సత్య సాయి సేవ సమితి సభ్యులు, భక్తులు మాట్లాడుతూ పూజ, భోజనం అనంతరము సాయంత్రం పల్లకి సేవ ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. రాచమల్ల రమేష్ కుటుంబ సభ్యులు, శ్రీ సత్య సాయి సేవ సమితి సభ్యులు, మహిళలు, వందలాదిమంది భక్తులు ఉన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ పుట్టినరోజు వేడుకలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పుట్టిన రోజు వేడుకలు చింతపల్లి మండల కేంద్రంతో పాటు, మాల్, వీటినగర్ సాగర్ హైవేపై ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ నాయకులు ఆకుతోట నరసింహ, బాధేపల్లి పులి రాజు గౌడ్, జిట్ట జగదీష్, మల్లోజు గోపి, మైనార్టీ నాయకులు అజీమ్, ఇలియాస్, షరీఫ్, మధు, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు. పార్టీ కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

# సిద్ధారెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



రాజపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండలం సోమవారం గ్రామానికి చెందిన శీలం సిద్ధారెడ్డి మరణించగా శనివారం ఆలేరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కుడుదుల నగేష్ పార్థివ దేహానికి పూలమాలతో నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంటి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారి
## శ్యాంసుందర్



రాజపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని రఘునాథపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రాజాపేట మండల ప్రత్యేక అధికారి జింకల శ్యాంసుందర్, ఎంపీవో ఆవుల కిషన్ శనివారం ఆకస్మికంగా సందర్శించి, విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించరు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి అన్నం బాగానే ఉందని, కూరలు మాత్రం పలచగా ఉన్నవని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం స్కూల్ పరిసరాలు, శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్వతం మల్లయ్య సంతాప సభ



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : తొలితరం కమ్యూనిస్ట్ సీనియర్ నాయకులు పర్వతం మల్లయ్య సంతాప సభ శాలిగౌరారం మండలం బండమీదిగూడెంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ మాట్లాడుతూ పర్వతం మల్లయ్య కమ్యూనిస్ట్ పార్టీ కోసం చేసిన సేవలను కొనియాడారు. జిల్లాలోనే ఊట్కూరు గ్రామానికి ప్రత్యేక చరిత్ర ఉందని, రజాకార్లకు బూస్వామి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన వీరులు మల్లారెడ్డి లాంటి వారు ఎందరో ఉన్నారని, వారిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అయన అన్నారు. వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు హాజరై పర్వతం మల్లయ్య చిత్ర పటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు కూలీ సంఘం నాయకులు కొమరయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు వేముల రామ చంద్రు, షేక్ జహంగీర్, నోముల జనార్దన్, పల్స గిరి,యానాల లింగారెడ్డి, వేముల సూరయ్య, వేముల లింగయ్య, చింత నరేందర్, వానరాశి నారాయణ, పర్వతం ఆంజనేయులు, శిరిశాల సాయి ప్రతాప్ పాల్గొన్నారు.

# మీడియా సమాజానికి అద్దం లాంటిది

(మొదటిపేజీ తరువాయి)

పాల్గొని మాట్లాడారు. తెలంగాణ సాధనలో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత జర్నలిస్టులు అణచి వేయబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులందరూ ఐక్యంగా ఉంటే అన్ని సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ నూతన కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రెస్‌క్లబ్ లోగోను చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి యు.వెంకటేశ్వర్లు, నల్గొండ ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, వంగాల శ్రీనివాస్ రెడ్డి, గౌరవాధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, ట్రెజరర్ గుండాల యాదగిరి, సీనియర్ పాత్రికేయులు మాదురి యాదగిరి, మట్టయ్య, గణేష్, అశోక్ రెడ్డి, రాయికింది అంజయ్య, కిరణ్ రెడ్డి, అశ్వక్ అహ్మద్, ఉపేందర్, పిట్టల రామకృష్ణ, భజరంగ్ ప్రసాద్, కట్టా సుధాకర్, సోమ చంద్రశేఖర్, సూరారపు రాంప్రసాద్, ఊర రమేష్, దశరథ, తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కలసిన మాజీ మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్



భువనగిరి మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కలసిన భువనగిరి మాజీ మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్.నల్లగొండ జిల్లాకు విచ్చేన మంత్రి దామోదర రాజనర్సింహను భువనగిరి పట్టణానికి చెందిన పలువురు కాంగ్రేస్ నాయకులు మాజీ పట్టణ మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్ మరియు పట్టణ యువజన కాంగ్రేస్ అధ్యక్షులు పడిగెల ప్రదీప్ ఆద్వర్యంలో మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా బర్రె జహంగీర్ మాటలాడుతు తెలంగాణ రాష్ట్రంలో సుప్రీమ్ కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పిన ప్రకారం రిజర్వేషన్లు వెంటనే అములు జరిగే విధంగా చూడాలని కోరారు.రిజర్వేషన్లు అందక ఎంతో మంది డిగ్రీ, బిటెక్ చదిన విద్యార్థులు ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెల్పారు. కాంగ్రేస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం త్వరగా అమలు జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమములో గోపి బాబు,రాజు, ప్రభాకర్, నరేష్, ఉపేందర్, సిద్దు, భాస్కర్ పాల్గోన్నారు.

# వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండ ఆంటిబయాటిక్స్ వాడరాదు
## - ఎం.మనోహర్



భువనగిరి, మేజర్‌న్యూస్ ః రోగులు వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండ ఎలాంటి ంటిబయోటిక్స్ వాడరాదని జిల్లా ఆరోగ్య వైద్యధికారి ఎం.మనోహర్ అన్నారు. శనివారం భువనగిరి పట్టణంలోని శ్రీ వైష్ణవి కళాశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆద్వర్యంలో ఏ.ఎం.ఆర్‌ను నిర్వహించారు.ఈ సందర్బంగా జిల్లా ఆరోగ్య వైద్యధికారి ఎం.మనోహర్ పాల్గోని మాటలాడుతు ప్రస్తుత జీవన విధానంలో యాంటిబయోటిక్స్ వాడకం చాలా ఎక్కువైనదని ఆవేదన వ్యక్తపరిచినారు.వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండ ప్రజలు వాడరాదని, వాడితే సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయని తెల్పారు. అనంతరం విద్యార్దులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులను అందజేసారు. ఈ కార్యక్రమములో జిల్లా వైద్య సిబ్బంది డా॥అర్జున్, హెచ్ఈఓ మల్లిఖార్జున్, కళాశాల ప్రిన్సిపాల్ మధిర మల్లేశం తదితరులు పాల్గోన్నారు.

# యూనిటీ ఫార్మసీ కళాశాలలో జాతీయ ఫార్మసీ వారోత్సవాలు

భువనగిరి, మేజర్‌న్యూస్ ః భువనగిరి పట్టణం రాయగిరి పరిధిలోని యూనిటీ ఫార్మసీ కళాశాలలో ఫార్మసీ జాతీయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కళాశాల చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, ప్రారంబ ఉపన్యాసంలో ఫార్మసీ వారోత్సవాల తీమ్ ధింక్ హెల్త్ ధింక్ ఫార్మసీపై ప్రసంగించారు. ఈ సందర్బంగా విద్యార్దులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్దులకు బహుమతులను అందజేసారు. ఈ కార్యక్రమములో కళాశాల డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డా॥అంపటి శ్రీనివాస్, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డా॥సరిత, ఏవో సునీత రాజీవ్, ఇస్మాయిల్, ప్రియాంక, అమ్మూల, సాహితీ, పారిజాత, అమర్నాథ్, నాగరాజ్, అహ్మద్, అనిత, బాలరాజు, దివ్య తదితరులు పాల్గోన్నారు.

# ప్రతి కార్యకర్త ఉత్సాహంతో కృషి చేయాలి

## - వర్కాల వెంకటేష్ గౌడ్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : ప్రతి కార్యకర్త ఉత్సాహంతో కృషి చేయాలని చౌటుప్పల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేష్ గౌడ్ తెలిపారు. చౌటుప్పల్ మండల స్వాములవారి లింగోటం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మంచి స్పందన లభిస్తుందని ఇదేవిధంగా ముందుకు వెళ్లాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఇదే ఉత్సాహంతో ప్రతి కార్యకర్త పనిచేయాలని తెలిపారు. సర్పంచులు, ఎంపీటీసీలు గెలుచుకోవడానికి ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు ఢిల్లీ కళమ్మ, మండల ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్, ఎస్.లింగోటం గ్రామ అధ్యక్షులు ఆకుల శంకరయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి తడక కోటేశ్వర్, కార్యదర్శి గంగాపురం వెంకటేష్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి సిలివేరు రాజు, నేలపట్ల గ్రామ శాఖ అధ్యక్షులు గుర్రం నరసింహ, బాలగోని లక్ష్మయ్య,పున్న అయోధ్య, పల్లపు సత్తయ్య, బాలగోని వెంకటమ్మ, పున్న నరసింహ, ఆకుల లక్ష్మమ్మ, ఆకుల జంగమ్మ, రాములు, పూలమ్మ పాల్గొన్నారు.

# శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం భవానంతపురం గ్రామ పరిధిలోగల శ్రీ పాండురంగ ఆశ్రమంలో శనివారం నిర్వహించిన శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి కళ్యాణ మహోత్సవంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళ్యాణమూర్తులకు పట్టు వస్త్రాలు, బియ్యాన్ని సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ పాండురంగ ఆశ్రమంను మొత్తం కలియతిరిగి ఆశ్రమ చరిత్ర, విశిష్టతను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ప్రత్యేకమైన భోజనాన్ని ప్రసాదంగా స్వీకరించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాండురంగ ఆశ్రమ నిర్వాహకులు అప్పల సత్యనారాయణ శర్మ, విఠల్, శర్మ అప్పల రసరాజు శర్మ, అప్పల రాధాపతి శర్మ, అప్పల భవానంద శర్మ, యాదగిరిగుట్ట కౌన్సిలర్ ముక్కెర మలేష్ యాదవ్, నాయకులు శ్రీరామ్ మూర్తి గౌడ్, కోలా కృష్ణ, పిఆర్ఓ ఆదిమూలం సురేష్ పాల్గొన్నారు.

# నీతికి నిజాయితీకి మారుపేరు యాదవులు





## - మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

## - యాదవులు అన్ని రంగాల్లో రాణించాలి

## - గొల్ల కురుమలు సంఘ భవనానికి స్థలం కేటాయించి భవన ఏర్పాటుకు సహకరిస్తా

## - మునుగోడులో ఘనంగా సదర్ ఉత్సవం

మునుగోడు, మేజర్‌న్యూస్ : నీతికి నిజాయితీకి మారుపేరు యాదవులు అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి మునుగోడు మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో నిర్వహించిన గొల్ల కురుమ సదర్ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. గొల్ల కురుమలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గొల్ల కురుమలను ఉద్దేశించి ప్రసంగించారు. బడుగు బలహీన వర్గాలలో యాదవులు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. సదర్ సమ్మేళనంను అధికారికంగా జరుపుకోవడం ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి గొల్ల కురుమ సోదరుల పట్ల ప్రేమ దీనికి నిదర్శనమన్నారు. మాట ఇస్తే మడమ తిప్పని మరియు అప్పు తీసుకుంటే యెగ్గిట్టని వారు గొల్ల కురుమాలు అన్నారు.మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో గొల్ల కురుమ సంఘ భవనం కోసం కలెక్టర్‌తో మాట్లాడి స్థలం కేటాయింపు జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. భవన నిర్మాణానికి తన వంతుగా తన సొంత డబ్బులు 2 లక్షలు ఇస్తానని స్పష్టం చేశారు.ఒకప్పుడు హైదరాబాదుకి పరిమితం అయిన సదర్ సమ్మేళనం ఇప్పుడు జిల్లా, మండల కేంద్రాలలో నిర్వహించుకోవడం హర్షణీయం అన్నారు. అనంతరం యాదవ సోదరులతో కలిసి దున్నపోతులను ఆడించారు. రాజ్యసభ మాజీ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ గొల్ల, కురుమలు అందరూ ఐక్యమత్యంగా ఉండి ఆర్థికంగా, సామాజికంగా ఏదగాలన్నారు. మునుగోడు నియోజకవర్గం కేంద్రంలో గొల్ల కురుమలు సంక్షేమ కోసం తన వంతుగా 10 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయిస్తానని తెలిపారు. అంత కన్నా ముందు డప్పు వాయిద్యాలతో, కోలాటాలతో హైదరాబాద్ నుంచి తీసుకువచ్చిన దున్నపోతులతో ప్రధాన విదుల గుండా తీసిన ర్యాలీ అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం యాదవ్, బిజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, ఫిష్ అండ్ గోట్ రాష్ట్ర మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్,మునుగోడు మాజీ ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్, జక్కలి ఐలయ్య యాదవ్, లోడంగి గోవర్ధన్, ఓబీసీ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్, దోటి వెంకటేష్, యాదవ సంఘం మండల అధ్యక్షుడు సాగర్ల లింస్వామి యాదవ్, జాల వెంకన్న యాదవ్, తాటికొండ సైదులు, మం దుల బీరప్పు, మేకల మల్లయ్య, పెంబల్లా జనయ్య, తిర్పారి వెంకటేశ్వర్లు, చెరుకుపల్లి వెంకన్న, మల్గా యాదయ్య, బీజం విజయ్ నేరటీ మల్లేష్ యాదవ్ ఈర్ల లింగస్వామి పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ జెండా పేదోడి అండ

## రేగు బాల నరసయ్య




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ జెండా పేదోడి అండ అని ఆలేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త భువనగిరి పార్లమెంట్ అడ్ హక్ కమిటీ సభ్యులు రేగు బాల నరసయ్య తెలియజేశారు. యాదగిరి గుట్ట మండలం మాసాయిపేట గ్రామంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు గొట్టిపర్తి మల్లేష్ అధ్యక్షతన జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రామస్తులకు సభ్యత్వాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాను సారం తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్నటువంటి సభ్యత్వ నమోదు కార్యక్రమం బ్రహ్మాండంగా కొనసాగుతున్నదని యువత తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరడం జరిగింది. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాసాయిపేట గ్రామ సీనియర్ నాయకులు ఎండి బాబు, మండల పార్టీ అధ్యక్షులు మచ్చ నరసింహ గౌడ్,ప్రధాన కార్యదర్శి బాబురావు గౌడ్, గ్రామ నాయకులు బండకింది కృష్ణ, సుంచు యాదగిరి, కృష్ణ, స్వామీ, యాదగిరిగుట్ట పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి ముక్కెర్ల శ్రీశైలం యాదవ్, సత్తయ్య పాల్గొన్నారు.

# హాస్టల్లో అన్ని వసతులు కల్పించాలి

## తాహసిల్దార్ లాలూనాయక్

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ హాస్టల్లో నాణ్యమైన భోజనం అందిస్తూ హాస్టల్లో అన్ని వసతులు కల్పించాలని తాసిల్దార్ ధారావత్తు లాలు నాయక్ అన్నారు శనివారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని అనాజిపురంలో కెపిహెచ్‌బి బాలికల హాస్టల్లో ఆకస్మికంగా తాసిల్దార్ లాలూ నాయక్ తనిఖీ చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు పరిశుభ్రమైన కూరగాయలు తెచ్చి వండించాలని అన్నారు. అపరిశుభ్ర వాతావరణంలో వంటలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కుళ్ళిపోయిన పురుగులు ఉన్న కూరగాయలు పెట్టవద్దని అన్నారు. హాస్టల్ ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఒకటికి రెండుసార్లు కూరగాయలు కడిగి వండాలని అన్నారు. విద్యార్థులకు మేను ప్రకారం భోజనం అందించాలన్నారు అనంతరం రికార్డులను పరిశీలించారు. హాస్టల్ చుట్టూ పిచ్చి మొక్కలు ఉండడంతో పాములు వచ్చే అవకాశం ఉన్నదని, గత మూడు సంవత్సరముల నుండి హాస్టల్‌కు వాచ్మెన్ లేకపోవడం, బాత్రూములు క్లీన్ చేసే సేవేజర్ లేకపోవడం, హాస్టలు గదులు శుభ్రం చేసే సీపరు లేకపోవడం, ఇట్టి విషయాలను వార్డెన్ తాసిల్దార్ దృష్టికి తీసుకురాగా పై అధికారులకు నివేదిక పంపిస్తానని తాహసిల్దార్ లాలు నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రంజిత్ రెడ్డి పాల్గొన్నారు.

